## మద్యం తాగి వాహనాలు నడపవద్దు

-దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్

**దౌల్తాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:**
మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మద్యం త్రాగి డ్రైవింగ్ చేస్తే అట్టి వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ అన్నారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమా లకు విరుద్ధాలైన ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, మైనర్ డ్రైవింగ్, వితౌట్ హెల్మెట్ లాంటివి చేస్తే కఠినంగా చట్టపరంగా మోటార్ వెహికిల్ చట్టం కింద జరిమానాలువిధించి వాహనాలు సీజ్‌చేయడం జరుగుతుందని అన్నారు. మద్యంసేవించి వాహనాలు నడిపినచో రోడ్డుప్రమాదాలు జరగ వచ్చునని, ప్రమాదాలు జరిగితే మీకుటుంబం మీపై ఆధారపడి ఉంటారని వారికి సూచించారు. ప్రజలు అందరు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరిస్తూ వారి కుటుంబాలకు ఇంటి పెద్ద దిక్కును కోల్పోకుండా చూసుకోవాలని ఎస్సై రవిగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్
వార్త

## బడి బాటను విజయవంతం చేయాలి

**శామీర్‌పేట్, జూన్ 7, ప్రభాతవార్త:**
బడి బాటను విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులు రామిడి వెంకట్‌రాంరెడ్డి అన్నారు. శనివారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని సింగాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, మంచి శిక్షణా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే బోధన, వారానికి మూడుసార్లు గుడ్డు, రాగి జావ ఇలాంటి సౌకర్యాలు ఉన్న ప్రభుత్వపాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తలిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సురేష్, ఉపాధ్యాయులు అరుణకుమారి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

-ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపి ఈటల రాజేందర్



పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్, జూన్ 7, ప్రభాతవార్త:**
ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని బండ మాదారం గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పోచయ్యముదిరాజ్, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్‌ముదిరాజ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు జగన్‌గౌడ్, ఎల్లంపేట్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శ్రీశైలంయాదవ్, నాయకులు దేవందర్ రెడ్డి, రాఘవరెడ్డి, మహేష్, ప్రకాష్ రవిచంద్ర, కృష్ణ, కిరణ్, అశోక్‌ముదిరాజ్, భాషయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి నివాసంలో మాజీ రాష్ట్రపతి తేనీటి విందు



మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో ఎంపి ఈటల రాజేందర్ కుటుంబ సభ్యులు

**మేడ్చల్, జూన్ 7, ప్రభాతవార్త:**
మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శనివారం రాత్రి మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ శివారులో ఎంపి ఈటల రాజేందర్ నివాసానికి తేనీటి విందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతికి ఎంపి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఎంపి నివాసంలో ఉన్న నాయకులను ఆయన పలకరించారు. అనంతరం ఎంపి తన కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. ఆయన రాకను తెలుసుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎంపి ఈటల నివాసానికి విచ్చేశారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

-ఈద్గాలో మైనార్టీ ముస్లింల సామూహిక ప్రత్యేక ప్రార్థనలు
-బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి

**కొడంగల్, జూన్ 7, ప్రభాతవార్త:**
ఇస్లాంమతంలో అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటి బక్రీద్ పండుగ(ఈద్-ఉల్-అజ్హా). బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం స్థానిక జామియామసీదు నుంచి మైనార్టీ సోదరులు ర్యాలీగా పట్టణంలోని ఈద్గా మైదానానికి చేరుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సామూహిక ప్రార్థనల్లో ముస్లిం మతపెద్ద బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. బక్రీద్ పర్వదినం త్యాగాన్ని,భక్తిని,మానవతను ప్రతిబింబించే పర్వదినం అన్నారు. ఈపండుగ ద్వారా ప్రతి ముస్లింలో త్యాగభావనను పెంపొందించడమే ప్రధాన ఉద్యేశమన్నారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనంతో బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇదిలావుండగా తెలంగాణరాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్ ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కొడంగల్ సిఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై జివి.సత్యనారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ తదితరులు ముస్లింలకు బ క్రిద్‌పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలపరిధిలోని పర్సాపూర్,హస్నాబాద్,రుద్రారం,అంగడిరైచూర్,రావులపల్లి, ఉడిమేశ్వరం,అప్పాయిపల్లి తదితరగ్రామాల్లో బక్రీద్‌పండుగను పురస్కరించుకొని ఆయా గ్రామాల్లోని ఈద్గా మైదానాల్లో ముస్లింలు సామూహికంగా ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగ వేడుకల్లో పిసిసి ప్రతినిధి ఎండి.యుసుఫ్, ఎస్‌ఎం.గౌసన్, ఎంఐఎం తాలూకా అధ్యక్షులు ఎస్బీ.గుల్షన్, ఆసిఫ్‌ఖాన్, ఎండి.ముస్తాక్, సయ్యద్ అంజద్,ఆనంద్‌రెడ్డి, జనార్దన్, కుమ్మరి శ్రీనివాస్, బాలరాజ్, టి.భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మతాల మధ్య ఐక్యత ఎంతో గొప్పది

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఈద్ మిలాప్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, తదితరులు

**షాద్‌నగర్, జూన్ 7, ప్రభాతవార్త:**
మతాలమధ్య ఐక్యత ఈప్రపంచంలో ఎంతో గొప్పదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఛైర్మన్ వీర్లపల్లి శంకర్, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. పట్టణంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ మాజీకౌన్సిలర్ ఎం.డి.సర్వర్ పాషా ఆధ్వర్యంలో ఈద్ ముబారక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, బీష్వ కిష్టయ్య, మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్‌రెడ్డి, ఎసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. కృతుంగ బ్యాంక్వెట్ హాల్ ఆత్మీయ పలకరింపులతో, శాంతి సౌభ్రాతృత్వాల కలయికతో పులకరించిపోయింది. అన్ని వర్గాల సోదరుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈవేడుకకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# బక్రీద్ వేడుకల్లో చీఫ్ విప్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

-వేడుకల్లో పాల్గొన్న చీఫ్ విప్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



వేడుకల్లో పాల్గొన్న ఛీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, జూన్ 7, ప్రభాతవార్త:**
త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పర్వదినాన్ని తాండూరులో ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. శనివారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ శివారు చెనిగెష్‌పూర్ రోడ్డుమార్గంలోని ఈద్గా మైదానంలో ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాకమిటీ ఆధ్వర్యంలో ఈప్రార్థనలు జరిగాయి. సామూహిక ప్రార్థనల్లో వేలాది ముస్లింలు పాలుపంచుకున్నారు. దాదాపు గంటపాటు ఈద్గా మైదానంలో ఈ ప్రత్యేకప్రార్థనలు చేశారు. ప్రార్థనల్లో తెలంగాణ రాష్ట్ర చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, రాష్ట్ర బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్, వివిధ పార్టీల నాయకులు, మైనార్టీ నేతలు పాల్గొని ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తాండూరులో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి పండుగను హిందూ, ముస్లింలు సోదరభావంతో కలిసిమెలిసి జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. అనంతరం ఈద్గా కమిటీ ఇచ్చిన తేనీటి విందులో నేతలంతా పాల్గొన్నారు. మరోవైపు ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలను దృష్టిలో ఉంచుకొని పోలీసు యంత్రాంగం కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. డిఎస్పీ బాలకృష్ణారెడ్డి నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో వివిధపార్టీ నేతలు, ఈద్గా కమిటీ ప్రతినిధులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డిగూడ గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రం

- వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డిలను సన్మానిస్తున్న నాయకులు

**కేశంపేట, జూన్ 7, ప్రభాతవార్త:**
కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రం, వాలీబాల్ టోర్నమెంట్ కార్య క్రమాలను శనివారం ఎమ్మెల్యే శంకర్ చేతులమీదుగా లాంఛ నంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసినసభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌మాట్లాడుతూ కొందరు వికృతచేష్టలకు పాల్పడుతున్నారని వారిచేష్టలకు భయపడ కూడదని గ్రామస్థులకు చెప్పారు. రాజకీయ అవగాహన లేని కొందరు అవాకులుచవాకులు తమగురించి మాట్లాడుతున్నారని ఎవరు ఏమిటో ఎక్కడెక్కడ ఏంచేశారు నాకు, గ్రామ ప్రజలకు అన్నీతెలుసని బిల్డింగ్‌బ్లాక్‌నుండి ఏంచేశారు భూముల విషయంలో ఏం చేశారు అన్నీ తెలుసని అన్నారు. ఎవరికీ భయపడే ప్రసక్తే లేదన్నారు. గ్రామాల్లో గులాబీ కండువాలను వేసి దళితబంధు ఎవరికో ఇచ్చి ఈరోజు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతుండడం సిగ్గుచేటు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వాళ్లే ఇచ్చినట్లు ఆనాయకుల వ్యవహారం ఉందంటూ ఎమ్మెల్యే శంకర్ తనప్రసంగం ద్వారా ఓ బిఆర్‌ఎస్ నాయకుడి తతంగాన్ని ఉతికి ఆరేశారు. ఇప్పుడు ఇచ్చే ఇళ్లు సరిపోకపోతే మరో 25ఇళ్లు ఇస్తా కానీ మాట ఇచ్చి తప్పబోనని అన్నారు. గత పది సంవత్సరాలు గులాబీ నాయకులు ప్రజలకు ఏమీ ఒరగబెట్టకుండా ఈరోజు కాంగ్రెస్ ప్రజాపాలన చూసి అక్కసు వెళ్లగకుతున్నారని ధ్వజమెత్తారు. గ్రామంలో క్రీడలు పెద్ద ఎత్తున నిర్వహించుకోవాలని అవసరమైతే 100 టీములను పిలుచుకుని పెద్ద ఎత్తున చేసినా తాను అన్ని ఏర్పాట్లు చేయిస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం, కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి దంపతులు, శ్రీధర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పటోళ్ల జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, భాస్కర్‌గౌడ్, గోపాల్, పర్వతాలు, రాములు, రావుల పెంటయ్యముదిరాజ్, జూలపల్లి అనసూయముదిరాజ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి అయ్యేనా?

ఆరంభంలోనే నిలిచిపోయిన పనులు



పిల్లర్స్‌తోనే నిలిచిపోయిన ఇందిరమ్మ మోడల్ హౌస్

**నందిగామ, జూన్ 7, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణం ఎప్పటికీ అయ్యేనంటూ మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. నందిగామ గ్రామానికి పైలట్ ప్రాజెక్టు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఇందిరమ్మ గృహాలను నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే అసలు ఇంటి నిర్మాణం ఏ విధంగా ఉంటుందో చూపించేందుకు వీలుగా నందిగామ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నమూనా ఏర్పాటు చేసింది. ప్రభుత్వం నిర్దేశించిన కొలతలు లోనే ఇల్లు నిర్మాణం చేపట్టాలని చేపట్టే ఇల్లు నిర్మాణం ఏ విధంగా ఉంటుంది అని చూపే మోడల్ ఇల్లు నిర్మాణం చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నప్పటికీ పనులు త్వరితగతిన పూర్తి కావడం లేదని పలువురు మండిపడుతున్నారు ఇప్పటికైనా పనులను త్వరితగతిన పూర్తి చేసి ఇందిరమ్మ ఇంటి నమూన చూసేందుకు అధికారులు పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అపరిశుభ్రంగా మంచినీటి బావి

-నీటిపై తేలియాడుతున్న వ్యర్థాలు
-బావి చుట్టూ చెట్లు, చెదారంతో అపరిశుభ్రత
-పొంచిఉన్న ఆరోగ్య సమస్యలు



అపరిశుభ్రంగా కనిపిస్తున్న నల్లాలబావి

**ఆమనగల్లు, జూన్7, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఉన్న నల్లాలబావి నిర్వహణ కొరవడి అపరిశుభ్రంగా దర్శనమిస్తుంది. బావి నిండా చెత్తాచెదారం, పాకరతోపాటు బావిలోపల ఏపుగా పెరుగుతున్న చెట్లు జుగుప్సాకరంగా మారాయి. దశాబ్దాల తరబడిగా పట్టణ ప్రజల మంచినీటి అవసరాలు తీరుస్తున్న నల్లాల బావి దుస్థితి, పర్యవేక్షణ లోపం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూర్వం రాతికట్టడంతో నిర్మించిన ఈబావి నాటి నుండి నేటి వరకు పట్టణ ప్రజలకు నీటి కష్టాలను తీర్చిన చరిత్ర కల్గి ఉన్నది. ప్రస్తుతం మున్సిపాలిటిలోని పలు కాలనీలకు నల్లాలబావి నీటినే సరఫరా చేస్తున్నారు. దీంతో బావి తీరును ప్రజలు ఎండగడుతున్నారు. బావిచుట్టూ అపరిశుభ్రత పేరుకుపోయిందని, చుట్టూ పెద్దగా పెరిగిపోయిన పొదలు, చెట్లతో జుగుప్సకరంగా కనిపిస్తున్నాయి. విషపురుగులు సంచరిస్తూ సమీప ఇళ్ళలోకి వస్తున్నాయంటున్నారు. మున్సిపాలిటీ పర్యవేక్షణలోపం, నిర్లక్ష్యంతో కొంతమంది బాధ్యతరహితంగా వ్యవహరిస్తూ వ్యర్థాలను తెచ్చి అందులో వేస్తున్నట్లు సమీప కాలనీవాసులు వెళ్ళడిస్తున్నారు. వ్యర్థాలతోపాటు జంతు కళేబరాలను తీసుకువచ్చి బావి సమీపంలోనే వేస్తుండడంతో అంతా పేరుకుపోయి అపరిశుభ్రత పెరిగిపోతుందని సమీప నివాసస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చాలాకాలంగా నల్లాలబావి నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇంత అపరిశుభ్రతతో ఉన్న నీటిని ప్రజలకు సరఫరా చేస్తుండడంతో ప్రజలకు రోగాల ముప్పు పొంచి ఉందని భయపడుతున్నారు. ప్రజారోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం కఠినమైన ఆదేశాలు జారీ చేస్తున్నా అధికారుల తీరు మాత్రం మారడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంటనే నిర్లక్ష్యం వీడి బావిలో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించి బావి చుట్టూ కంచెతో భద్రత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**కేశంపేట, జూన్ 7, ప్రభాతవార్త:**
కేశంపేట మండలపరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో గ్రామానికిచెందిన బట్టీల కుమార్ వయసు 32 సంవత్సరాలు గత కొంతకాలంగా చెవిపోటుతో బాధపడుతుండేవాడని, ఆర్థిక పరిస్థితి బాగుండక పోవడంతో మన స్తాపంచెంది శనివారం తెల్లవారుజామున దాదాపు 5:00 గంటల ప్రాంతంలో తన వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడని, మృతుడి భార్య బట్టీల జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ నరహరి తెలిపారు.

## పూరి గుడిసె దగ్ధం



ప్రమాదంలో దగ్ధమైన పూరి గుడిసె దృశ్యం

**కేశంపేట, జూన్ 7, ప్రభాతవార్త:**
ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం అయిన సంఘటన కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో శుక్రవారంరాత్రి చోటుచేసుకుంది. కాకునూరు గ్రామానికి చెందిన కర్రోళ్ల రమేష్ పూరిగుడిసెలోనే నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే శుక్రవారంరాత్రి సమయంలో ప్రమాదవశాత్తు గుడిసెకు మంటలు అంటుకోవడంతో గుడిసె పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. అయితే అగ్నిప్రమాద ఘటనలో గుడిసెలో దాచిపెట్టిన రూ.60వేల చీటీడబ్బులు మంటలకు కాలి బూడిదయ్యాయని, దాతలు తమకు తోచినంత సహాయాన్ని అందించి ఆదుకోవాలని, ప్రభుత్వంకూడా తనను ఆదుకోవాలని కోరుతున్నాడు.

## కనిపించకుండా పోయిన వ్యక్తిని ఇంటికి చేర్చిన పోలీసులు




ఫార్మా పోలీస్ స్టేషన్లో తప్పిపోయిన వ్యక్తి నరసింహా

**యాచారం, జూన్ 7, ప్రభాతవార్త:**
యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన మల్కాపురం నర్సింహ అనే వ్యక్తి గత నెల 7న ఇంటి నుండి ఉపాధి పనికి అని వెళ్లిన వ్యక్తి అదృశ్యం అయిన విషయం అందరికీ తెలిసిందే. కేసు నమోదు చేసుకొన్న గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తేజంరెడ్డి ముమ్మరంగా చర్యలు చేపట్టి ఆ వ్యక్తి ఆచూకీని తెలుసుకొని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. ఈవిషయాన్ని తెలుసుకున్న గ్రామస్థులు హర్షంవ్యక్తంచేస్తూ ఎస్సైని అభినందించారు.

## నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

-ప్రజాసంఘాల నాయకుల డిమాండ్



మాట్లాడున్న ప్రజాసంఘాల నాయకులు

**కొడంగల్, జూన్ 7, ప్రభాతవార్త:**
దళితులు పెళ్ళి చేసుకొని బారాత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకులస్థులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని, వెంటనే నిందితులను అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్వంత గ్రామంలో దళితులకు ఆలయప్రవేశం లేకపోవడం, దళితులు పెళ్ళిచేసుకొని బారాత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకులస్థులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని అన్నారు. సిఎం స్వంత జిల్లాలోనే కులవివక్ష, అంటరానితనం, దళితులపై దాడులు జరగడం సిగ్గుచేటన్నారు. దళితుల పెళ్లి బారాత్‌ను అడ్డుకున్న నిందితులను వెంటనే అరెస్టుచేసేలా స్పీకర్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీచేసి నిందితులను వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఈనెల 9న తాండూర్‌బస్టాండ్ అంబేద్కర్‌విగ్రహం నుంచి దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్ళి తాండూర్ డిఎస్పి కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈసమావేశంలో ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ హక్కుల పోరాటసంఘం జిల్లా అధ్యక్షులు కొత్తూర్ చంద్రయ్య, కొడంగల్ తాలూకా అంబేద్కర్‌సంఘం తాలూకా అధ్యక్షులు యు.రమేష్‌బాబు, సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్, నర్సిములు, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే

**ఆమనగల్లు, జూన్ 7, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లిం ప్రజలు బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పవిత్రస్నానం ఆచరించి స్థానిక ఈద్గాల వద్ద ప్రత్యేకప్రార్థనలు చేశారు. కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆమనగల్లు ఈద్గావద్ద జరిగిన వేడుకలకు హాజరై ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట అధికారపార్టీ నేతలు ఉన్నారు.


కొత్తగొల్ల చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న కురుమ సంఘం నాయకులు

## కెపిఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌కు సన్మానం

**సదాశివపేట, జూన్ 7, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని ఎంఆర్ఎఫ్ కర్మాగారంలో ఇటీవల జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన కొత్తగొల్ల చంద్రశేఖర్‌ను శనివారం కురుమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పెద్దాపురంలోని పట్నం హైవే హోటల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ కురుమ ఆధ్వర్యంలో నాయకులు చంద్రశేఖర్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బూరుగడ్డ నాగేష్ కురుమ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనులు చేసే చంద్రశేఖర్ మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ఓబీసీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు తాటిపల్లి పాండు కురుమ, జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు కల్వగడ్డ మల్లన్న కురుమ గ్రామ సర్పంచుల ఐక్యవేదిక రారష్ట అధ్యక్షులు, మాజీ సర్పంచ్ అందోల్ కృష్ణ కురుమ, ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్ పెద్దగొల్ల నగేష్ కురుమ, బీసీ యువత జిల్లా అధ్యక్షులు గోరుగంటి రమేష్ కురుమ,కార్మిక యూనియన్ ఉపాధ్యక్షులు విఠల్‌కురుమ, యూనియన్ నాయకులు కిరణ్, కోదూరు శ్రీశైలం, కురుమ యువత మండల అధ్యక్షులు సంగమేశ్వర్ కురుమ, నాయకులు హుస్నాబాద్ మల్లేశం, కాశీపురం ఆంజనేయులు, తొగర్‌పల్లి రాజు, కోదూరి మధు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గోసాయిపల్లికి బీటీ రోడ్డు పనులు ప్రారంభం


మాట్లాడుతున్న గోసాయిపల్లి గ్రామస్థులు

**సిర్గాపూర్, జూన్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోసాయిపల్లికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో బిటి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమైనట్లు గ్రామానికి చెందిన యువ నాయకులు నరేందర్ తెలిపారు. శనివారం గ్రామస్థులతో కలిసి ఆయన మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల సందర్భంగా సంజీవరెడ్డి చేసిన హామీ మేరకు గ్రామానికి రోడ్డు నిర్మిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

## వాసర్‌లో ఉపాధి హామీపై గ్రామసభ


వాసర్‌లో ఉపాధి హామి పథకంలో గ్రామ సభ దృశ్యం

**సిర్గాపూర్, జూన్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వాసర్ గ్రామంలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంపై గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామి పథకంలో చేపట్టిన పనులు, నిధులు ఖర్చుల వివరాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ రాజు, డిఆర్‌పిలు తనఖీ నివేదికను వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధి హామి ఏపిఓ బస్వరాజ్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



గవ్వలపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న నర్సి రెడ్డి

**చిన్నశంకరంపేట, జూన్ 7,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, సౌకర్యాలను మెరుగుపర్చాలని పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ప్రచార జాత రెండో విడుత ప్రచార రథం మండల పరిధి గవ్వలపల్లి చౌరస్తాలో టీఎస్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యా విధానంలో మార్పులు రావాలని, ప్రవేటు విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అబివృద్ధి చేయాలని, ప్రవేటు పాఠశాల, కళాశాలలో ఫీజులను నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సంవత్సరానికి ఒకసారి ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతుంటే మధ్యతరగతి కుటుంబాలు చితికిపోతున్నాయన్నారు.కార్యక్రమంలో టీపీఎస్‌యూ ఉపాధ్యక్షురాలు మంగ, దణమూర్తి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టీ లక్ష్మారెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మారావు, ఉపాధ్యక్షులు కవిత, భీమ్లా నాయక్, సుధాకర్, కనకరాజు, యేసయ్య, భూషణం, శ్రీనివాస్, డాక్యా, వాసురం, కేవిఆర్ నాయుడు, యాదయ్య, నర్సింలు, గణేష్, ప్రభాకర్, ప్రేమ్ కుమార్ తదితరులున్నారు.

## ఖమ్మంపల్లిలో తీరిన మంచి నీటి సమస్య

**మునిపల్లి, జూన్ 7(ప్రభాతవార్త):** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో నీటి సమస్య తీరిందని మునిపల్లి మండలం ఖమ్మంపలి గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. శనివారం గ్రామంలోని ఎస్సీ కాలనీ, సౌందర్య సియోన్ చర్చి ప్రాంతాలలో బోర్లు వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగమేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి దామోదర్ రాజనర్సింహ గ్రామంలో రెండు బోర్లు వేసి మంచి నీటి సమస్య తీర్చారన్నారు. గ్రామాభివృద్ధికి మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టడం హర్షనీయమన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్డుపటేల్, మల్లన్న, నర్సిములు, వెంకటేశం రాములు, ప్రశాంత్, ఇనాయత్‌ఖాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
### మండల విద్యాధికారి పుష్పవేణి

చిన్నశంకరంపేట,జూన్ 7,ప్రభాతవార్త: ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని మండల విద్యాధికారి పుష్ప వేణి అన్నారు. శనివారం మండల చిన్నశంకరపంఏట మండలంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ బడిబాట ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల తల్లింద్రులు లక్షలు వెచ్చించి ప్రవేటు పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించి ఆర్థిక ఇబ్బందులకు గురికావొద్దని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మంచి విద్యాబోధనను పొందాలని సూచించారు.


సదాశివపేట ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


తడ్కల్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


జహీరాబాద్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


దామరకుంటలో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు


చందంపేటలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు


సంగారెడ్డి ఈద్గాలో హాజరైన ముస్లింలు

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండగ


హత్నూర ఈద్గాలో హాజరైన ముస్లింలు

**సదాశివపేట, జూన్ 7 ప్రభాతవార్త :** పట్టణంలోని ఈద్గావద్ద ముస్లింలు బక్రీద్ పండగను పురస్కరించుకుని శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్దకు చేరుకుని ప్రార్థనలుచేసి పండగ శుభాకాంక్షలు తెలు పుకున్నారు. సదాశివపేటలోని పాత, కొత్త ఈద్గాలను జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ పరిశీలించారు. బక్రీద్ పండగను పురస్కరించుకుని బందోబస్తును నిర్వహించాలని పోలీసుఅధికారులకు ఎస్‌పి ఆదేశించారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఎమ్మెల్యే చింత ప్రబాకర్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

**ముస్లింలకు ఆదర్శరెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు**

**రామచంద్రాపురం, జూన్ 7 ప్రభాతవార్త :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం బిఆర్ఎస్ నియోజక వర్గ కో–ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్యకురుమ, కరికె సత్యనారాయణ, మైనార్టీ అధ్యక్షులు అజీముద్దీన్, నాయకులు కుతుబుద్దీన్ నర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, జంగయ్యయాదవ్, పాటి సత్య నారాయణ, దేవేందర్, చారి పాల్గొన్నారు.

**కంగ్టి మండలంలో...**

**కంగ్టి, జూన్ 7, ప్రభాతవార్త:** బక్రీద్ పండగను శనివారం ముస్లింలు కంగ్టితోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు.నూతన వస్త్రాలు ధరించి గ్రామ శివారులోని ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరిక ఒకరు ఈద్‌ముబాకర్ తెలుపుకున్నారు.

**మనూర్ మండలంలో...**

**మనూర్, జూన్ 7, ప్రభాతవార్త:** బక్రీద్ పండగను శనివారం ముస్లింలు మనూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబాకర్ తెలుపుకున్నారు.

**మునిపల్లి మండలంలో...**

**మునిపల్లి, జూన్ 7(ప్రభాతవార్త):** త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను మునిపల్లి మండలంలో శని వారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మునిపల్లి, ఖమ్మంపల్లి, కంకోల్, బుధేరా, బోడపల్లి, హైద్లాపూర్, గోప్లారం, ఇబ్రహింపూర్, తాటిపల్లి, పెద్దచెల్మెడ, బుస్సారెడ్డిపల్లి, పెద్దలోడి, అంతారం, లింగంపల్లి, మేళాసంగెం, మగ్దుంపల్లి, అల్లాపూర్, తక్కెడపల్లి, మల్లికార్జునపల్లి, చిన్నచెల్మెడ, గార్లపల్లి గ్రామాల్లో ఉదయమే ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కులమతాలకతీతంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ముస్లింలకు మాజీ మంత్రి శుభాకాంక్షలు...**

**జహీరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో శనివారం బక్రీదపండగను ముస్లింలు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్‌లోని ఈద్గా వద్ద ముస్లింలు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకల్లో మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ పాల్గొని ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, నాయకులు హుగ్గెల్లి రాములు, ఖాజా, యోయిజ్, యూసుఫ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**నయబ్ వెంచర్‌లో...**

**సదాశివపేట, జూన్ 7, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని ఎంఆర్ఎఫ్ కర్మాగారం వద్ద నయబ్ వెంచర్‌లో మజీద్ అన్వర్ సాహ్‌లో బక్రీద్ వేడుకలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. వేడుకలకు ముఖ్య అతిథిగా నయాబు గ్రూప్ సంస్థ ఫౌండర్ డాక్టర్ అల్హాజీ ఎండి వాజిద్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో కలీం, పజిల్, వజాహిద్, కిజర్, నసిరి మౌలానా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, జూన్ 7, ప్రభాతవార్త:** మండలంలో శనివారం ముస్లింలు బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల శివారులోని ఈద్గాలకు చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుసుకున్నారు.

**సిర్గాపూర్‌లో...**

**సిర్గాపూర్, జూన్ 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం బక్రీద్ పండగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి గ్రామాల శివారులోని ఈద్గాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుపు కున్నారు. పండగ ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, జూన్ 7 (ప్రభాతవార్త):** బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ముస్లింలు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నూతన దుస్తులు ధరించి ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దామరకుంట మైనార్టీ ప్రధాన కార్యదర్శి హుస్సేన్ మాట్లాడుతూ త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశమన్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, జూన్ 7,ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. త్యాగానికి ప్రతీకగా ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాల వద్ద, మసీదుల వద్ద మత పెద్దల బోధనలు విన్నారు.అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**సంగారెడ్డిలో...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 7, ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లాలో బక్రీద్ పండుగను ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి పట్టణంలోని ఆయా మస్జీద్‌లతోపాటు, ఈద్గాలో నమాజ్ ను ఆచరించారు.పట్టణానికి చెందిన ముస్లింలు ఈద్గాకు పెద్ద సంఖ్యలో చేరుకొని పండుగ నమాజును పూర్తి చేశారు. అంతకు ముందు మత పెద్దలు మాట్లాడుతూ పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు.నమాజ్ అనంతరం చిన్నవారు పెద్దవారు అందరూ ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంగారెడ్డి డిఎస్‌పి సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

**హత్నూర మండలంలో...**

**హత్నూర జూన్ 7, ప్రభాతవార్త:** హత్నూర మండలంలో శనివారం బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు మండలం పరిధిలోని హత్నూర, దౌల్తాబాద్, కాసాల, గోవిందరాజుపల్లి చింతలచెరువు, గుండ్ల మాచునూర్, రెడ్డిఖానాపూర్ మంగాపూర్ తదితర గ్రామాలలోని ఈద్గాలలో ముస్లింలు హాజరై పండుగ నమాజ్‌ను పూర్తి చేశారు. ఒకరికి మరొకరు పండుగ శుభాకాంక్షలు. తెలుపుకున్నారు. హత్నూర, దౌల్తాబాద్‌లలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎంఆర్‌పిఎస్ 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం
### ఎంఎస్‌పి జాతీయ నాయకులు మంద కుమార్‌మాదిగ

**సిద్దిపేట రూరల్, జూన్ 7,ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని జూలై 7న గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహిద్దామని ఎంఎస్‌పి జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జి మంద కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఆదేశాలలో జిల్లాలోని అన్ని మండలాల, గ్రామాల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణంకై కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. నెలరోజులపాటు అనుబంధ సంఘాల సంస్థగత నిర్మాణమే లక్ష్యంగా పనిచేద్దామన్నారు. నూతన కమిటీల ఏర్పాటుతో ఒక సైన్యంలా మంద కృష్ణమాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్దమవుదామన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు బొచ్చు తిరుపతి, మల్లిగారి యాదగిరి, జేపీ లత, పెర్క పరశురాం, మైసరాములు,చింతకింది పరశురాములు, ప్రేమలత, లక్ష్మణ్, రమేష్, భాస్కర్, రాజు, మహేష్, కిషన్, స్వామి, శాంతి కుమార్, చంద్రశేఖర్, రంగరాజన్, రవీందర్, బాలయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుమార్ మాదిగ

## ఖాళీ సీట్ల భర్తీకి ధరఖాస్తు చేసుకోవాలి

**హుస్నాబాద్ టౌన్/అక్కన్నపేట, జూన్ 7, ప్రభాతవార్త :** అక్కన్నపేట (హుస్నాబాద్) గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్ సీట్ల భర్తీకి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆర్ మమత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఇంటర్ ఎంపిసి గ్రూపులో ఎస్టీ కేటరగిలో 25, బైపిసిలో 15 సీట్లు ఖాళీగాఉన్నాయని పదవ తరగతి పూర్తి చేసుకుని ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 16వ తేదీలోపు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో కళాశాలలో హాజరుకావాలన్నారు. పూర్తి వివరాల కోసం 9640546859కు సంప్రదించాలన్నారు.

## శేరిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**చిన్నశంకరంపేట(నార్సింగి), జూన్ 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో మెడి సిటీ హాస్పిటల్, మేడ్చల్ వారి సహకారంతో తాజా మాజీ సర్పంచ్ చేప్యాల మల్లేశం, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మాజీ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 100 మంది గ్రామస్తులకు పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో కంటి చూపు, ముక్కు, బీజం కుట్టు, బీపీ, షుగర్ లకు పరీక్షలు జరిపి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఎమ్ఆర్ఐ స్కానింగ్, ఆపరేషన్ కోసం సోమవారం మెడి సిటీ హాస్పిటల్ కు చేరుకోవడానికి బస్సును ఏర్పాటు చేశారు. ఇతర పరీక్షలు, ఆపరేషన్లు అవసరం ఉన్నవారు ఏర్పాటు చేసిన బస్సులో మెడి సిటీ ఆసుపత్రికి రావాలని సూచించారు. ఆసుపత్రిలో ఉచితంగా టెస్టు లు, అవసరమైతే శస్త్ర చికిత్స ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్ల కృష్ణ గౌడ్, మెడి సిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్, సునీల్, సాహితీ, సాయిరాజ్, నేహా, ఇంచార్జి సంజయ్ బాబు ఎగ్జిక్యూటివ్ లు నాగార్జున, రాకేష్, సాయికుమార్, ఫార్మాసిస్ట్ దీక్ష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# భక్తి ప్రపత్తులతో ముగిసిన విగ్రహాల ప్రతిష్టాపన

ఆలయాన్ని దర్శించుకున్న ఎంపి, మాజీ మంత్రి, మహార్షులు



మెటల్‌కుంట ఆంజనేయస్వామి ఆలయంలో ఎంపి, మాజీ మంత్రులను సన్మానిస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, జూన్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామంలో మూడురోజులు ఆంజనేస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలను పురస్కరించుకుని మూడు రోజులు పండగ వాతావరణం నెలకొంది. గ్రామానికి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకురావడం, బోనాల ఊరేగింపు, సప్తాహ భజనలు, పూజలతో సందడి నెలకొంది. గ్రామం నుంచి అత్తారింటికి వెళ్లిన గ్రామ ఆడపడుచులు కుటుంబ సభ్యులతో పుట్టింటికి చేరుకోవడంతో గ్రామంలో సందడిగా మారింది. ఈ నెల 5వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు ముగింపు రోజైన శనివారం ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన పూజలు వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా కనుల పండువగా పూర్తయ్యాయి.పూజా కార్యక్రమాలకు జగద్గురువు జగదీశ్వరిమాత, ఎంపి సురేష్ కుమార్ శెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్లు సిద్దలింగయ్యస్వామి, జగన్నాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డి, నరేష్‌గౌడ్, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, జహీరాబాద్, ఝరాసంగం మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు జీవన్‌రెడ్డి, ప్రేమ్‌రాథోడ్ తదితరులు హాజరు కాగా జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు బేలూరు పాండురంగారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, హనుమాన్ ఆలయ కమిటి బాధ్యుల ఆధ్వర్యంలో ఆలయానికి చేరుకున్న ప్రముఖులను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కర్ణాటకలోని బీదర్ పట్టణానికి చెందిన శివకుమార్ పాంచల్ ఆధ్వర్యంలో సంగీచ కచేరి నిర్వహించారు.

**విగ్రాల ప్రతిష్టాపనలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు..**

**న్యాల్‌కల్, జూన్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామంలో హనుమాన్ ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు హాజరైన బిఆర్ఎస్ నాయకులను ఆలయ కమిటి బాధ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. నాయకులు ఆలయంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి, మాజీ ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శివరాజ్, నాయకులు గొల్ల అశోక్, లోకేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్సీ దంపతులు

**రామచంద్రాపురం, జూన్ 7, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్‌లో కొలువున్న శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీభవాని కోటి ఆర్దివ పంచముఖ స్పటిక లింగమేశ్వరస్వామి ప్రతిష్ట మహోత్సవంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ధర్మపత్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరితో కలిసి పాల్గొని ఆలయంలో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఎమ్మెల్సీ దంపతులను ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా సన్మానించారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 7, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్‌లో కొలువున్న శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో తొగుట పీఠాధిపతి మాధవానంద సర్వస్వతి మహారాజ్ నేతృత్వంలో కొనసాగిన శివ పంచాయతన, శ్రీశైనైశ్వ,, నాగ విగ్రహ దేవతల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ కో–ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రైవేట్ వద్దు.. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

**టేక్మాల్, జూన్ 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధనూర గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామంలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉచిత టెస్ట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్‌తో పాటు ఈసారి ప్రభుత్వం నోట్ బుక్స్ ఇస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వరప్రసాద్ శ్రీనివాస్, నారాయణ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

## గుమ్మడిదలలో బడిబాట

**గుమ్మడిదల జూన్ 7(ప్రభాతవార్త) :** మండలకేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగుతోంది. గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు పర్యటించి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే నాణ్యమైన విద్యా అవకాశాలను వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణం పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు. మౌలికవసతుల కల్పనకు తమ ట్రస్ట్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ టీచర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పట్టణ ఎస్ఐగా వినయ్‌కుమార్

**జహీరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:**

జహీరాబాద్ పట్టణ ఎస్ఐగా వినయ్‌కుమార్ శనివారం బాధ్య తలు స్వీకరించారు. వినయ్‌కు మార్ గతంలో రూరల్‌ఎస్ఐగా, హద్నూర్‌లో ఎస్ఐగా సేవలు అందించి ఉన్నారు. సంగారెడ్డి వేకెన్సీ రిజర్వు నుంచి వినయ్ కుమార్ జహీరాబాద్‌కు బదిలీపై రాగా జహీరాబాద్ నుంచి ఎం కాశీనాథ్ విఆర్ వేకెన్సీ రిజర్వ్ బదిలీ అయ్యారు.

## ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం

**పాపన్నపేట, జూన్ 7, ప్రభాతవార్త :** ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బిజెపి మండలాధ్యక్షుడు వడ్ల సంతోష్‌చారీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11ఏళ్ల పాలన సందర్భంగా శనివారం కొత్తపల్లిలో కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాధాన్యాన్ని కార్యకర్తలకు వివరించారు. కేంద్రపథకాలను ప్రజలకు తెలిసేలా వివరించాలన్నారు. నాయకులు సుధాకర్, ఇమ్మాన్యూయెల్, చంద్రయ్య, బాగేశ్, నాగ భూషణం, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**షాద్‌నగర్, జూన్ 7, ప్రభాతవార్త:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. భజన భక్త బృందం ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవను వైభవంగా నిర్వహించగా, ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్‌పంతులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బాలానగర్ మండలం బోడజానంపేట గ్రామానికి చెందిన కొత్త మానసఅంజన్‌రెడ్డి దంపతులు తమకుమారుడు అన్షుల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామానికి చెందిన కలాల్ కమలమ్మనర్సింలుగౌడ్ దంపతులు గోశాలకు పదివేలరూపాయల విరాళాన్ని అందజేశారు. కేశంపేటమండలం సంగెంగ్రామానికి చెందిన జమాల్పూర్ కమలమ్మ, పాండు పల్లవి దంపతులు అన్నదానానికి గాను 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలంగౌడ్, వసంతరావు, అన్నారం రఘుగౌడ్, గడ్డమీద రమేష్‌ముదిరాజ్, శంకర్‌గౌడ్, బొట్టు రమేష్‌ముదిరాజ్, జాంగారి రవి, రమేష్ అప్ప, క్యాసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, సుప్ప కృష్ణయ్య, కిషన్‌నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణాచారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మ వెంకటేష్, గొరియానాయక్, కొత్త సత్తయ్యగౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్తబృందం, మహిళలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ



ఇందిరమ్మ ఇళ్ల ధృవపత్రాలను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొందుర్గు, జూన్ 7, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేస్తున్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు లాలాపేట, భైరంపల్లి, చెక్కలోనిగూడెం గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. తొలి విడతలో మంజూరు కాని వారికి రెండవ విడతలో తప్పకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇళ్లను మంజూరు చేయిస్తామని, ఎవరు నిరాశ పడవద్దని సూచించారు. ఆయాకార్యక్రమాల్లో ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు జితేందర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, కె.రాములుగౌడ్, రాయికంటి కృష్ణారెడ్డి, కిష్టయ్య, సిద్ధు, తుర్ప మల్లయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీల సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

-ఎఓ రఘునాథ్



యాచారం ఫెర్టిలైజర్ దుకాణంలో ఎఓ రఘునాథ్

**యాచారం, జూన్ 7, ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటించి విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని యాచారం వ్యవసాయశాఖ అధికారి రఘునాథ్ తెలిపారు. శనివారం యాచారం మండల పరిధిలోని వివిధ ఫెర్టిలైజర్ షాపులను రఘునాథ్ సందర్శించి పరిశీలించి రైతులతో విషయాలను చర్చించారు. ఫెర్టిలైజర్ షాప్‌లో యజమానులకు సూచనలు చేశారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నేడు రాష్ట్రప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లైసెన్సుడ్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని, చేసిన ప్రతి దానిపై బిల్లులు పొంది ఉండాలని, నాణ్యమైనవాటినే ఎంచుకోవాలన్నారు. బిటి త్రీ పత్తి విత్తనాల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా విత్తనం కోసం అడ్వాన్సులు చెల్లించాలంటే తమకు చెప్పాలని చర్యలు తప్పక తీసుకుంటామని హెచ్చరించారు.

## కోట్‌పల్లి నూతన ఎస్సైగా యం.శైలజ

-పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరణ

**కోట్‌పల్లి, జూన్ 7, ప్రభాతవార్త:** కోట్‌పల్లి నూతన ఎస్సైగా యం,శైలజ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై అబ్దుల్‌గఫార్ వికారాబాద్ జిల్లాలోని డిసిఆర్‌బికి బదిలీపై వెళ్ళారు. వికారాబాద్ జిల్లాలో డిసిఆర్‌బిలో పని చేసిన ఎస్సై శైలజ కోట్‌పల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తామన్నారు. మండలప్రజలు కూడా శాంతియుత వాతావరణానికి సహకరించాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, అక్రమరవాణా, అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె పేర్కొన్నారు.

## చిల్కూర్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

**మొయినాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** మొయినాబాద్ మున్సిపాలిటీలోని చిల్కూర్‌లో ఘనంగా ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను జరుపుకున్నారని, ఎండి మక్బుల్ తెలిపారు, ముస్లింలకు ఏడాదికి రెండు పెద్ద పండుగలను జరుపుకుంటారు, రంజాన్, బక్రీద్‌ను ఘనంగా నిర్వహించుకుంటారు. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం బక్రీద్ పండుగకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. త్యాగానికి ప్రతీకగా ముస్లింలందరు, ఈద్ ఆల్ అద్హా అనే పండుగను బక్రీద్‌పేరిట జరుపుకుంటారు. చిల్కూర్ గ్రామంలో ముస్లింలు బక్రీద్ సందర్భంగా ప్రేమ పూర్వకంగా పలకరించుకున్నారు. మసీదుల్లో ప్రత్యేకప్రార్థనలు చేశారు. బక్రీద్ పండుగ ప్రత్యేకంగా ఖుర్బానీ ఇవ్వడం ఆనవాయితీగా అలా బలి ఇచ్చిన జీవాలను మూడు భాగాలుగా చేసి ఇందులో ఒక వంతు పేద ప్రజలకు, రెండో వంతు తమ చుట్టాలకు, మూడో వంతు తన కుటుంబం కోసం పంచుకుంటూ, ఈ ఆనవాయితీని కొనసాగించుకుంటూ ఘనంగా చిల్కూర్‌లో బక్రీద్‌ను నిర్వహించుకున్నారు.

## మూడునెలల బియ్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి



బియ్యాన్ని అందిస్తున్న టి.రాంమోహన్‌రెడ్డి

**దోమ. జూన్ 7, ప్రభాతవార్త:** ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న మూడునెలల బియ్యాన్ని అందరూ సద్వినియోగించుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం దోమ మండలకేంద్రములోని రేషన్‌షాప్‌లో గ్రామస్థులకు రేషన్‌బియ్యాన్ని అందజేశారు. ఈసందర్బముగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులో పేర్లు ఉన్న లబ్ధిదారులకు ప్రతి నెల ఒక్కొక్కరికి6కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మూడునెలల బియ్యాన్ని వర్షాకాలం సందర్బముగా రేషన్‌షాప్‌లో ఒకేసారి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందించిన బియ్యాన్ని లబ్ధిదారులందరూ చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తుచేశారు. పేదవారికి అందిస్తున్న సన్న బియ్యం నాణ్యతతో ఉన్నవి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దోమ మండల కేంద్రములోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి, బంగ్లయాదయ్యగౌడ్, దోమ మాజీ సర్పంచ్ మాలిరాంచంద్రారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, గిర్నిగౌస్, దోమ ఎస్ఐ ఆనంద్‌కుమార్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మున్నూరు వెంకట్‌రాములు, ముస్లింలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పిచ్చిమొక్కలను తొలగించాలి

-పరిసరాల పరిశుభ్రత పాటించాలి
-కల్తీ కల్లును నివారించాలి



మైతాబ్‌ఖాన్‌గూడలో ఇళ్ళ మధ్య పెరిగిన పిచ్చిమొక్కలు

**నవాబుపేట, జూన్ 7, ప్రభాతవార్త:** వర్షాకాలంలో తొలకరివర్షాలకు ఇళ్ళమధ్య విరివిగా పిచ్చిమొక్కలు పెరుగుతాయి. వాటిల్లో విషసర్పాలు పొంచి ఉండటానికి ఆస్కారం ఉంటుంది. గతంలో పిచ్చిమొక్కలను తొలగించే తరుణంలో పాము కాటుకుగురై వ్యక్తులు మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. పచ్చటి పిచ్చిమొక్కల్లో అదే రంగులో ఉండే విషసర్పాలు ఉంటాయని, అవి అత్యంత విషపూరితమైనవని ఆయాగ్రామాలవారు తెలిపారు. ఈనేపథ్యంలోనే విధిగా పిచ్చిమొక్కలను తొలగించాలని వారు భావిస్తున్నారు. చిన్న పిల్లలు ఇళ్ళ మధ్యనే ఆడుకోవడం రివాజని పిచ్చిమొక్కలు లేకుండా చర్యలు తీసుకోవడం మంచిదని లేని పక్షంలో ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని వారన్నారు. పిచ్చిమొక్కలు తొలగించే సమయంలో కూడా తగినజాగ్రతలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నేరుగా చేతులతో కాకుండా పనిముట్లతో తొలగించాలని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల వద్ద, ఆలయ ప్రాంగణాల వద్ద, నీటి కుళాయి వద్ద, గ్రామాల్లో అంతర్గత రోడ్లకు ఇరువైపుల, ఖాళీస్థలాల్లో విరివిగా పిచ్చిమొక్కలు పెరుగుతాయని వాటిని త్వరగతిన తొలగించి ప్రమాదాలను నివారించాలని పరిశీలకులు సూచిస్తున్నారు. అదేవిధంగా పాడుపడిన ఇళ్ళల్లో కూడా విషసర్పాలు ఉండే ప్రమాదం కూడా ఉందని అలాంటి వాటిని కూడా తొలగించాల్సిన అవసరం ఉన్నదని భావిస్తున్నారు. అంటువ్యాధుల నివారణ చర్యలు తీసుకోవాలి వర్షాకాలంలో గ్రామాల్లో అంటువ్యాదులు ప్రబలే ప్రమాదం ఉంటుందని ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రతలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వర్షపు నీరు నిలిచి ఈగలకు, దోమలకు ఆవాసాలుగా మారి వాటి సంఖ్య పెరిగి ఇళ్ళలోకి చోరబడి ఆహారాన్ని కలుషితం చేయడం దీంతో డయేరియా లాంటి జబ్బుల పాలిట పడి ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా ముందస్తుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నీరు నిలువకుండా చర్యలు తీసుకోవడం, బ్లీచింగ్ పౌడరు చల్లడం, తాగునీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి చర్యలు తీసుకోడం లాంటి చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా మంచినీటి భాండాగారాలను ఎప్పుటి కప్పుడు శుభ్రంచేయించాలి, మురుగునీటి కాల్వలను శుభ్రం చేయించాలి విధిగా బ్లీచింగ్ పౌడరు చల్లాలి. గ్రామాల్లో పాలకవర్గం లేకపోవడంతో పూర్తిగా ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా గ్రామాల్లో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ఈవిషయంలో కూడా సంబంధిత అధికారులు ముందస్తుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని స్థానిక ప్రజలు పేర్కొన్నారు.

## సామాజిక సమానత్వం ఎమ్మార్పిఎస్ ప్రధాన లక్ష్యం

-రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పిఎస్ విస్తృతస్థాయి సమావేశం
-అంబేద్కర్ మిగిల్చిన ప్రతి సమస్యపై ఎమ్మార్పిఎస్ పోరాటం చేస్తుంది
-ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి రాగళ్ల ఉపేందర్‌మాదిగ

**మొయినాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో పుట్టి దేశవ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు నడిపించి, దళితుల్లో మాదిగ, మాదిగ ఉపకులాలాలకు సమాన వాటా దక్కాలని మూడు దశబ్దాలుగా ఉద్యమించి, ఎస్సీలో ప్రతి ఒక్కరికి వారి జనాభాదశ ప్రకారం వాటా దక్కాలని పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు చేసి చివరకు ఎస్సి, రిజర్వేషన్‌లలో సమాన వాటా తెచ్చింది ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద క్రిష్ణమాదిగ, ఎమ్మార్పిఎస్ అని రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి రాగళ్ల ఉపేందర్‌మాదిగ అన్నారు. శనివారం మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ రెవెన్యూలో ఎమ్మార్పిఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షుడు కొండిగారి మహేందర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహమాదిగ పర్యవేక్షణలో ఎంఎస్ఎస్ గార్డెన్‌లో ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఎమ్మార్పిఎస్ నాయకులు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్, ఎస్సీ, వర్గీకరణ కోసం ఉద్యమించినప్పటికీ, సమాజంలో, అంటరానితనం, పెత్తందారుల పై ఉద్యమించడమే కాకుండా, సమాజంలో అన్ని, ఎస్సి, ఎస్టి, బిసి కులాలకు, అదేవిధంగా అగ్రవర్ణాల్లో ఉన్న ప్రతి పేదవాడి పక్షాన, అల్పసంఖ్య కలిగిన ప్రతికులాన్ని ఇతర కులాలు ఇబ్బందులకు గురిచేసినా, వారి పక్షాన నిలబడి, కొట్లాడింది, ఎమ్మార్పిఎస్ అని గుర్తుచేశారు, నాడు వికలాంగుల, వితంతువుల పెన్షన్‌ల కొరకు అలుపెరగని పోరాటం మంద క్రిష్ణమాదిగ, ఎమ్మార్పిఎస్ చేసిందని, గుర్తుచేశారు. వాటి ఫలితం నేడు 2వేల పెన్షన్లు తీసుకుంటున్న ప్రతి రూపాయిపై ఎమ్మార్పిఎస్ పోరాట గుర్తులు చెదరని ముద్ర అన్నారు.ప్రస్తుతం ఎమ్మార్పిఎస్ ప్రధాన ఎజెండాగా, సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను నిర్మూలించి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పిఎస్ ఆశయంగా ముందుకు సాగుతుందన్నారు, సమాజ మద్దతుతో సుదీర్ఘకాలం పాటు ఉద్యమంనడిపి విజయం సాధించగా ఇక సమాజం లోని అన్నివర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడుదాం అన్నారు. అంబేద్కర్ ఉన్నప్పటి నుండి మిగిలిన సమస్యలపై ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఎమ్మార్పిఎస్ మే 31న ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని తెలిపారు. దేశంలో ఎన్నో ఉద్యమాలు పుట్టుకొచ్చినప్పటికీ విజయాలు సాధించింది కొన్ని మాత్రమే అని ఎమ్మార్పిఎస్ ప్రతి ఉద్యమం విజయం సాధించిందన్నారు. కార్యాక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబుమాదిగ, క్యాశరం శంకర్ రావుమాదిగ, శ్యామలేటి గణేష్‌మాదిగ, కడిగళ్ళ ప్రవీణ్‌మాదిగ, బ్యాతల శివశంకర్‌మాదిగ, నాని, భానుప్రసాద్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సింగదాసరి నరేష్‌మాదిగ, రాజశేఖర్‌మాదిగ, ఆనంద్‌మాదిగ, తుడుం శ్రీనివాస్‌మాదిగ, కొండిగారి మహేందర్‌మాదిగ, రమేష్‌మాదిగ, నరసింహ మాదిగ, సుధాకర్‌మాదిగ, నర్సింగ్‌రావుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి శిక్షణకు సిద్ధమవుతున్న ఠాగూర్ పాఠశాల

-ఠాగూర్ పాఠశాలలో ఎన్‌సిసి నిర్వహణకు అనుమతి
-తెలుగు రాష్ట్రాల డైరెక్టరేట్ నుండి ఉత్తర్వులు

**షాద్‌నగర్, జూన్ 7, ప్రభాతవార్త:** షాద్‌నగర్ పట్టణంలోని ఠాగూర్ ఉన్నత పాఠశాల మరోఘనతను తనఖాతాలో వేసుకుంది. ఈ పాఠశాలలో ఎన్‌సిసికి అనుమతినిస్తూ సికింద్రాబాద్‌లోని ఎన్‌సిసి డైరెక్టరేట్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈవిద్యాసంవత్సరం నుండి దీనిని అమలు చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎన్‌కె రాజేంద్రప్రసాద్ తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చే నేషనల్ క్యాడెట్ అవకాశం పొందిన ఉమ్మడి పాలమూరు జిల్లా మొదటి ప్రైవేటు పాఠశాల ఠాగూర్ అని పేర్కొన్నారు. ఈ ఏడాది 50మంది విద్యార్థులతో ఈ శిక్షణ ప్రారంభిస్తామని వివరించారు. భారత సాయుధ అంతర్భాగంగా ఉండే ఈ ఎన్‌సిసి శిక్షణ పొందిన విద్యార్థులకు వారి వారి స్థాయినిబట్టి ధృవపత్రాలు లభిస్తాయని, ఉద్యోగ అవకాశాల్లోనూ తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. మరోవైపు విద్యార్థులను దేశసేవ వైపు, సమాజ సేవ వైపు ఈ శిక్షణ నడిపిస్తుందని అన్నారు. ప్రభుత్వ అధికారులు చేసే ప్రతి ప్రయోజన కార్యక్రమానికి ఈ విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరి అవుతుందని అన్నారు. ఈశిక్షణద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవడడంతోపాటు త్రివిధ దళాలలో రిజర్వేషన్ కూడా ఉంటుందన్నారు. ఈ అవకాశం తమ పాఠశాలకు రావడంపట్ల ప్రిన్సిపల్ ఎన్.కె.రాజేంద్రప్రసాద్ సంతృప్తిని వ్యక్తంచేశారు. విద్యార్థులను క్రమ శిక్షణగా ముందుకు నడపడంలో కీలకపాత్ర పోషిస్తామని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్ర రైతుల పట్ల శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వం

-పెత్తందార్ల కోసం, ఎస్సి, ఎస్టిల భూములపై ప్రభుత్వం కన్నెర
-మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మొయినాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే పేదలపై కన్నెరచేసి ఇష్టానుసారంగా వారిని ఇబ్బందులకు గురిచేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ఆరోపించారు. రాష్ట్రంలో రైతులపట్ల కాంగ్రెస్‌ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. శనివారం మాజీమంత్రి,ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మొయినాబాద్ మున్సిపాలిటీలోని ఎన్కేపల్లి గ్రామంలో ఉన్న సర్వే నెం 180లో గత 99 ఎకరాల 14గుంటల భూమిని సాగుచేస్తున్న రైతులను పరామర్శించి, ప్రభుత్వం వారి భూములను కాజేయడానికి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్కేపల్లి రైతుల భూములను గోశాలకు కేటాయించడం సరైనది కాదని, 75ఏళ్ళనుండి కాంగ్రెస్ ఇందిరమ్మ ఇచ్చిన భూముల్లో వ్యవసాయం చేస్తే జీవనం సాగిస్తున్న రైతులపై కేసులు, వారిని పంట పొలాలు దున్నకుండా అడ్డుపడం సరైనది కాదని, పొద్దున లేస్తే ఏమి లేకున్నా ఇందిరమ్మ పేరుచెప్పి, పబ్బం గడిపే కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇచ్చిన భూములను ఎలా గుంజుకుంటారని ప్రశ్నించారు, రాష్ట్రంలో అసలు రైతులు కాంగ్రెస్ పేరు వింటేనే వణుకుతున్న పరిస్థితి నెలకొందన్నారు, నాడు లగచర్లలో, ఎస్టీబిడ్డలు భూములు అవసరం లేకున్నా, పెట్టుబడిదారీ పేర్లతో కాజేయాలని చూస్తే తిరగబడ్డారని, వారిపై మాభూములు మాకు కావాలంటే కేసులు, జైల్లో పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, నిన్న 40 మంది రైతులమీద గద్వాల్లో ఇష్టం వచ్చినట్లు లాఠీచార్జీచేసి, జైల్లో పెట్టారు, అవసరంలేకుండా భూములను ఆక్యుపైచేస్తూ, రైతుప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు, ఇందిరమ్మపేరు చెప్పి, పేదలకు భూములు పంచుతాం, రైతులకు ఎన్నో ఏళ్ళుగా ఉన్న భూములకు పట్టాలిస్తాం అని నమ్మబలికి ఇప్పుడు అధికారంలోకి వచ్చి అవసరం లేకున్నా, పేదలు సాగుచేస్తున్న భూములను గుంజుకుంటున్న దుస్థితి ఎన్కేపల్లి, మొయినాబాద్ మండలంలో చోటుచేసుకుందన్నారు, గోశాలలకు మున్సిపాలిటీలో విలువైన భూములను కట్టబెట్టాల్సిన అవసరం ఏముందన్నారు. కోకాపేట్‌లో వేల కోట్ల కోసం, గోశాలను ఎన్కేపల్లికి తరలిస్తామని అది ఎస్సీ, ఎస్టీ, బీసీలు సాగుచేస్తున్న భూములపై పోలీసులను కాపలాపెట్టి పొలం దున్నుతున్న రైతులను పోలీస్‌స్టేషన్‌లకు తరలించడం ఇది రాక్షసత్వం అని అన్నారు. ఎన్కేపల్లి రైతులకు అండగా బిఆర్ఎస్ ఉంటుందని, ఏ ఒక్కరు అధైర్యపడొద్దని అన్నారు. మీభూముల కోసం బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు, కార్యాక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు, ఎన్కెపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాగసాన్‌పల్లిలో బడిబాట కార్యక్రమం

మండల విద్యాధికారి చంద్రప్ప

**కోట్‌పల్లి, జూన్ 7, ప్రభాతవార్త:** అందరూ చదవాలి అందరూ ఎదగాలని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. శనివారం కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గ్రామంలో బాడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠ శాలలో డిజిటల్ టివి ద్వారా విద్యార్థులకు విద్యాబోధన ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వపాఠశాలలో సహజసిద్ధమైన వాతావరణం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్‌బుక్స్, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, సైన్స్‌ప్రయోగశాల, గ్రంథాలయం, కంప్యూటర్‌ల్యాబ్ సౌకర్యం అన్నివసతులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించడం జరుగుతుందన్నారు. అమ్మాయిలకు కరాటేక్లాసులు, కెరియర్‌గైడెన్స్, విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం, విజ్ఞానయాత్రలు, క్షేత్రపర్యటన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యాపరంగా 100శాతం నమోదును చేస్తామన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వపాఠశాలలో విశాలమైన తరగతి గదిలో ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకతతోపాటు వ్యక్తిగతశ్రద్ధ మనోవికాసాభివృద్ధి వంటివి, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేవిధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ పల్లవి, ఒగులాపూర్ ప్రధానోపాధ్యాయురాలు గీత, నిర్మల, కృష్ణారెడ్డి, బార్వాద్ కోట్‌పల్లి ఉపాధ్యాయులు మల్లేశం, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

-ప్రధానోపాధ్యాయులు

**దోమ, జూన్ 7, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో అన్నివసతులు, నాణ్యమైన విద్యను అందిస్తున్నందున తల్లితండ్రులందరు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని దోమ ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. శనివారం మండలకేంద్రములో బడిబాట కార్యక్రమము నిర్వహించారు. ప్రభుత్వపాఠశాలో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుపడం జరుగుతుందని పట్టుదల ఉన్న విద్యార్థులు చక్కగా చదువుకునే అవకాశం ఉందని అన్నారు. మధ్యాహ్నభోజనం, ఆటపాటలు, సైన్స్‌ల్యాబ్, పుస్తకనిలయం అన్నిరకాల వసతులు ఉన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమములో ఉపాధ్యాయులు వేణుగోపాల్, మల్లేశం, నజిరుద్దీన్, వెంకటయ్య, నరేందర్‌రెడ్డి, వెంకటయ్య, సత్యయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి విశ్వాసాలకు ప్రతీక బక్రీద్ పండగ

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, జూన్ 7, ప్రభాతవార్త:** ఈద్ ఉల్ అధా (బక్రీద్) పర్వదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ఫరూఖ్‌నగర్ ఈద్గా వద్ద బక్రీద్ సందర్భంగా నిర్వహించిన ఈదుల్ అదా నమాజ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యారు. మున్సిపల్‌శాఖ ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఎమ్మెల్యే శంకర్, ఎసిపి లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, సిఐ విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, జమ్రుద్‌ఖాన్, తదితరులు ముస్లింలకు అలైబలై తీసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్యాగానికి, సహనానికి, భక్తివిశ్వాసాలకు బక్రీద్ పండగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావ స్ఫూర్తితో ఈ పండగ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం బక్రీద్ పండగ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం కొనసాగించాలనే సందేశాన్ని బక్రీద్ ఇస్తుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.

## బాధితులకు ఫోన్‌లు అప్పగింత




బాధితులకు సెల్‌ఫోన్‌లు అప్పగిస్తున్న ఎస్ఐ అనిత

**ధారూరు, జూన్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన సిద్దుల యాదయ్య, అవుసుపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్, తరిగోపుల గ్రామానికి చెందిన బె న్నూరి అంజిలయ్య సెల్‌ఫోన్‌లు చోరీకాగా, బాధితులు ధారూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ఉపయోగించి సెల్‌ఫోన్‌ల ు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అట్టి సెల్‌ఫోన్‌ల ు ఎస్ఐ అనిత శనివారం బాధితులకు అందజేశారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు



ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిలు

**కోట్‌పల్లి, జూన్ 7, ప్రభాతవార్త:** త్యాగనిరతిని చాటే బక్రీద్ పర్వదినాన్ని కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు మోత్కుపల్లి, బార్వాద్, రాంపూర్, జిన్నారం, కరీంపూర్, తదితర గ్రామాలల్లో శనివారం ముస్లింలు ఘనంగా పండుగవేడుకలు జరుపుకున్నారు. ఉదయం, చిన్నారులు, యువకులు, మతపెద్దలు, అందరూ ఈద్గా వద్దకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమంలో ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ

**జిల్లేడు చౌదరి గూడెం, జూన్ 7, ప్రభాతవార్త:** జిల్లెడుచౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉదయం ముస్లింలు ఈద్గా, మజీద్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా పార్టీలనాయకులు, యువకులు, గ్రామపెద్దలు ముస్లింలకు బక్రీద్‌పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.